పోడు రైతులకు అందని పంట రుణాలు

- అర్లి(టీ) గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన రైతుల ఆవేదన

అటవీ హక్కు పత్రాలు చూపుతున్న గిరిజన రైతులు

భీంపూర్, అక్టోబర్ 28 : భీంపూర్ మండలం అర్లి(టీ) గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతినగర్, మందపల్లి గ్రామాలకు చెందిన 57 మంది గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న భూములకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్వోఎఫ్ఆర్ హక్కు పత్రాలతో పాటు రైతు బంధు కూడా ఇచ్చింది. పంట రుణాలు కూడా ఇచ్చే విధంగా అప్పుడు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందజేయక, కనీసం ఈ భూములకు ఏ బ్యాంకులు కూడా పంట రుణాలు ఇవ్వకపోవడంతో గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా అర్లి(టీ) గ్రామాన్ని సందర్శించినప్పుడు ఆర్వోఎఫ్ఆర్ హక్కు పత్రాలు ఉన్న రైతులు తమకు పంట రుణాలు ఇప్పించాలని విన్నవించారు. కలెక్టర్ ఈ విషయంలో బ్యాంకు వారికి సూచనలు చేశారు. పంట రుణం లేక పోడుసాగు మరింత కష్టమవుతున్నదని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, బ్యాంకులు సమస్య పరిష్కరించాలని గిరిజన రైతులు కోరుతున్నారు .

కాయ కష్టం చేసి రుణం తీరుస్తాం

మేము ఆదివాసులము కాయకష్టం చేసుకుంటాం. బ్యాంకులు రుణాలు ఇస్తే పంటలు వచ్చిన తర్వాత ఎట్లాగైనా చెల్లిస్తాం. కేసీఆర్ సారు పట్టాలు ఇప్పించి ఎంతో మేలు చేసింఁడ్రు . ఈ సర్కారు పోడు రైతులకు ఏ భరోసా ఇస్తలేదు. సర్కారు బ్యాంకు రుణాలు ఇప్పించాలి. అట్లాగే రైతు భరోసా ఇవ్వాలి.

- ఆత్రం నాందేవ్, పోడు రైతు, అర్లి(టీ), భీంపూర్ మండలం

బోథ్: నక్కల్‌వాడలో నృత్యాలు చేస్తున్న గుస్సాడీలు

ఇచ్చోడలో...

ఘనంగా దండారీ ఉత్సవాలు

బోథ్/భీంపూర్/ఇచ్చోడ, అక్టోబర్ 28 : బోథ్ మండలం నక్కలవాడ, లక్ష్మీపూర్, అందూర్, పిప్పల్‌ధరి, నిగిని, బాబెర, చింతగూడ, రేండ్లపల్లె, సాంగ్వి, పార్డి(బీ), పార్డి(కే), నాగుగూడ, వజ్జర్, భీంపూర్ మండలం కొజ్జన్‌గూడ , టేకిడిరాంపూర్, ఇందూర్‌పల్లి, మందపల్లి, ఇచ్చోడ మండలం దుబార్‌పేట్ గ్రామాల్లో గుస్సాడీలు దండారీ నృత్యాలతో సందడి చేశారు. యువకులు కోలాటాలు ప్రదర్శించారు. మహిళలు రేలా రే అంటూ సంప్రదాయ నృత్యాలు చేశారు. ఆతిథ్యం స్వీకరించడానికి వచ్చిన ఇతర గ్రామాల గుస్సాడీలు గ్రామంలో డప్పుచప్పుళ్ల నడుమ దండారీ నృత్యాలతో అలరించారు.

ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 28: ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం టక్కుగూడ గ్రామంలో నిర్వహించిన దండారీ ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఏత్మాసూర్ దేవతలకు పూజలు చేశారు. అనంతరం గుస్సాడీలతో కలిసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దండారీ ఉత్సవాలకు రూ.15వేల చొప్పున అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

స్కాలర్ షిప్‌పై అవగాహన

ఎదలాపురం, అక్టోబర్ 28 : ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం స్కాలర్ షిప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ స్కాలర్‌షిప్‌ల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం మాట్లాడుతూ స్కాలర్‌షిప్ దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి ఏమైనా సందేహాలు వివరణల కోసం విద్యార్థులు కళాశాల కార్యాలయ సిబ్బందిని సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కరుణాకర్, స్కాలర్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ కోటయ్య, స్కాలర్‌షిప్ ఇన్‌చార్జి నరేశ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రఘుగణపతి, కరుణాకర్, కోటయ్య, నరేశ్, విద్యార్థులు పాల్గొన్నారు

జేజేబీ చైర్మన్‌కు స్వాగతం

జువైనల్ జస్టిస్ బోర్డు చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిటీ సభ్యులు

ఎదులాపురం, అక్టోబర్ 28 : ఆదిలాబాద్ జువైనల్ జస్టిస్ బోర్డ్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బీ హుస్సేన్‌ను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సోమవారం పట్టణంలోని బాల రక్షక భవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు వారు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఆయనను కలిసిన వారిలో డీసీపీవో రాజేంద్ర ప్రసాద్, సీడబ్ల్యూసీ సభ్యులు సమీరుల్లాఖాన్, సామల దశరథ్, కుట్ల రమేశ్ ఉన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తనిఖీ

జైనథ్, అక్టోబర్ 28 : కరంజి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంఈవో శ్రీనివాస్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు చదవడం, రాయడం సామర్థ్యాలను పెంపొందించే విధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. ఆయన వెంట కరంజి పాఠశాల హెచ్‌ఎం చిన్నయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

అసంపూర్తి నిర్మాణాలతో పాఠశాల ప్రారంభానికి ఏర్పాట్లు

పాఠశాల ముందు గుంతలు గుంతలుగా ఉన్న మైదానం

పాఠశాల పక్కనే ప్రమాదకరంగా ఉన్న బావి

పెంబి, అక్టోబర్ 28 : నిర్మల్ జిల్లా పెంబిలో నూతనంగా నిర్మించిన పాఠశాలలో అన్ని సౌకరాలు పూర్తికాక ముందే అధికారులు నేడు పాఠశాల భవనాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేశారు. తరగతి గదుల నిర్మాణం పూర్తయినప్పటికీ పాఠశాల చుట్టూ గోడ, కిచెన్ షెడ్డు, మైదానం సిద్ధం చేయక ముందే ఎమ్మెల్యే. ఎంపీ చేతుల మీదుగా నేడు పాఠశాల ప్రారంభానికి సిద్ధం చేశారు. గోడ నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ. 33 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభించలేదు. అలాగే పాఠశాల భవనం పక్కనే ప్రమాదకరంగా ఉన్న పెద్ద బావిని కూడా పూడ్చలేదు. కట్టెలతో స్తంభాలను ఏర్పాటు చేసి పాఠశాలకు విద్యుత్‌ను ఏర్పాటు చేశారు. వర్షం కురిస్తే పాఠశాల ముందు భారీగా నీరు నిలిచే అవకాశం ఉంది. కనీస సౌకర్యాలు అసంపూర్తగా ఉన్నాయని, అన్ని సౌకర్యాలు కల్పించాకే నూతన పాఠశాలను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

మోడల్ లైబ్రరీ ప్రారంభం

దస్తురాబాద్ : లైబ్రరీ ప్రారంభోత్సవంలో ఎంఈవో గంగాధర్, హెచ్ఎం వేణు, ఉపాధ్యాయులు

దస్తురాబాద్, అక్టోబర్ 28 : మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేశారు. దీనిని ఎంఈవో గంగాధర్ సోమవారం ప్రారంభించారు. అలాగే కడెం మండలం లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మోడల్ లైబ్రరీని ఎంఈవో షేక్ హుస్సేన్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో హెచ్ఎం కోట వేణు, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటరమణ, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్పీ తిరుపతి, ఐఆర్పీలు జగన్, ఉదయ్ పాల్గొన్నారు.

బాసర, అక్టోబర్ 28 : బాసరలోని ప్రైమరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ గ్రంథాలయాన్ని ఎంఈవో మైసాజీ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, ఇన్‌చార్జి హెచ్ఎం గంగారావ్ పాల్గొన్నారు.

సారంగాపూర్, అక్టోబర్ 28: బీరవెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూమ్ టూ రీడ్ సంస్థ సహకారంలో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని సోమవారం ఎంఈవో మధుసూదన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఎన్‌వో జనార్దన్, కాంప్లెక్స్ హెచ్ఎం సాయన్న, హెచ్ఎం వసుంధర, స్పెషల్ ఆఫీసర్ దేవీదాస్, మాజీ సర్పంచ్ ఎల్లన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న దేశీదారు పట్టివేత

బోథ్, అక్టోబర్ 28 : మహారాష్ట్రలోని కిన్వాట్ వైపు నుంచి అక్రమంగా తరలిస్తున్న దేశీదారును సోమవారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గుర్రాలతండాకు చెందిన చౌహాన్ సంజయ్, సోలంకి లఖన్ సింగ్ ద్విచక్రవాహనంపై కిన్వట్ వైపు నుంచి 190 దేశీదారు బాటిళ్లను తరలిస్తుండగా ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీటి విలువ రూ.6650 ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మట్కా ఆడుతున్న ఇద్దరు అరెస్ట్

ఇచ్చోడ, అక్టోబర్ 28: ఇచ్చోడలోని బైల్ బజార్‌లో మట్కా ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. సోమవారం ముందస్తు సమాచారం మేరకు దాడి చేసి మట్కా ఆడుతున్న షేక్ హరీశ్, జాదవ్ అశోక్‌ను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.14550 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మైచర్‌తో రైతులను మోసం చేయద్దు..

మాజీ మంత్రి జోగు రామన్న

పత్తి పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, అక్టోబర్ 28 : మైచర్ పేరిట రైతులను మోసం చేయద్దని మాజీ మంత్రి జోగు రామన్న కోరారు. సోమవారం కృషి విజ్ఞాన కేంద్రంలో పత్తి మైచర్ వంటి అంశాలపై సైంటిస్టులతో కలిసి పత్తి క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుజరాత్ కంటే ఆదిలాబాద్‌లో నాణ్యమైన పత్తి అని, అలాంటప్పుడు రైతులకు ఎందుకు మోసం చేయాల్సిన పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. ప్రతి రైతుకు అవగాహన కల్పించేలా త్వరలో గుజరాత్‌లో పర్యటిస్తామని పేర్కొన్నారు. ఆర్గానిక్ పత్తి పంటలోని పలు అంశాలను జోగు రామన్నకు వివరించారు. జిల్లాలో రైతాంగం మార్కెట్ యార్డులో కనీస ధర దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గుజరాత్ వంటి రాష్ట్రాల్లో క్వింటాల్ పత్తికి రూ.8 వేలు పలుకుతుంటే.. తెలంగాణ రైతుల తరపున జిల్లా రైతు నాయకులు, ఆదర్శ రైతులు, మీడియా మిత్రులను తమతో పాటు గుజరాత్ పర్యటనకు తీసుకెళ్తామని తెలిపారు. ఆదిలాబాద్ పత్తి నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట రాంప్రసాద్, రాజేందర్, ప్రవీణ్, రఘునాథ్, అనిల్, బీఆర్ఎస్ నాయకులు రౌత్ మనోహర్, తన్వీర్ ఉన్నారు.

ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేసుకోవాలి

సోన్, అక్టోబర్ 28 : కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ జాన్‌బాబు అన్నారు. సోమవారం సోన్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర కుష్టు వ్యాధి బృందం సందర్శించింది. కుష్టు వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌సీఏయూ రాష్ట్ర బృందం సభ్యులు వెంకటేశ్వరాచారి, సకల రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, డీఎంఎస్‌హెచ్‌వో రాజేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 28 : కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి విలాస్ అన్నారు. సోమవారం నిర్మల్‌లోని టీఎన్‌జీవో సంఘ భవనంలో సీపీఎం జిల్లా మూడవ మహా సభలు నిర్వహించారు. కార్మికులతో కలిసి స్థానిక గాంధీపార్కు నుంచి టీఎన్‌జీవో సంఘ భవనం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం దివాళ తీసిందని, విద్య, వైద్యం ప్రజలకు అందకుండా పోయాయని అన్నారు. కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు.

మంచిర్యాల ఆర్డీవో బదిలీ

హాజీపూర్, అక్టోబర్ 28 : మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ (ఆర్డీవో) అధికారి వడాల రాములును నిర్మల్ ల్యాండ్ అక్విజేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వెయిటింగ్ ఫర్ పోస్టింగ్‌లో ఉన్న జీ శ్రీనివాస రావ్‌ను బదిలీ చేస్తూ రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు

ఎదులాపురం, అక్టోబర్ 28 : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మావల మండల పరిధిలోని వాఘాపూర్ గ్రామంలో నాగ్‌పూర్ కేంద్రియ పత్తి పరిశోధన సంస్థ సహకారంతో ప్రాజెక్టు కింద అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై క్షేత్ర దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే సమన్వయకర్త డాక్టర్ వై ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మధ్యస్థ, సారవంత లేని భూముల్లో ఎక్కువ సంఖ్యలో అధిక సాంద్రతతో 8 వేల మొక్కల బదులు 25 వేల మొక్కలు ఎకరానికి వేసుకోవచ్చన్నారు. దిగుబడి సుమారుగా 2-3క్వింటాళ్లు పెరిగే అవకాశము ఉందన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రాజశేఖర్, వైపీలు, రైతులు పాల్గొన్నారు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఎదులాపురం, అక్టోబర్ 28 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహ నిరాహార దీక్ష చేపడుతామని నవ సంఘర్షణ సమితి(ఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు అప్కా గజేందర్ యాదవ్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. అనంతరం నవ సంఘర్షణ సమితి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా గట్టు నారాయణ, ఉపాధ్యక్షుడిగా ఎం రమేశ్, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శ్రీనివాస్, కార్యదర్శిగా దాసోజు కిరణ్, సభ్యులు లక్ష్మణ్ చారి, సంకార్ రమేశ్, చింతల రాజు, ఎం ఉత్తమ్, శంకర్, శ్రీనివాస్‌తో పాటు జిల్లా మహిళ విభాగంలో జిల్లా కన్వీనర్ దోని జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా బద్దులవార్ పద్మను ఏకగ్రీకవంగా ప్రకటించారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

దస్తురాబాద్, అక్టోబర్ 28 : దస్తురాబాద్‌లోని పోలీస్ స్టేషన్‌ను సోమవారం నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, గదులు, వివిధ రికార్డులు, సిబ్బంది పని తీరును ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతకుముందు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఖానాపూర్ సీఐ, ఎస్ఐలతో కలిసి స్టేషన్‌లో మొక్క నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్నా కేసులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్ఐ శంకర్, ఏఎస్ఐలు శంకర్, లక్ష్మీనారాయణ, సిబ్బంది ఉన్నారు.

మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య

సోన్, అక్టోబర్ 28 : సోన్ మండలం సాకెర గ్రామానికి చెందిన సురేశ్ (39) మద్యానికి బానిసై సోమవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ షేక్ హైమద్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. సురేశ్ కొన్ని సంవత్సరాల నుంచి మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా తిరుగుతుండేవాడు. రెండు రోజుల క్రితం తల్లి చెల్లి ఇంటికి వెళ్లగా, భార్య శశిమాల బంధువుల పండుగ కోసం అడెల్లి పోచమ్మ వద్దకు తన పిల్లలను తీసుకెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉండడంతో జీవితంపై విరక్తి చెంది మద్యం మత్తులో ఇంట్లోనే ఉరి వేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఇసుక అక్రమరవాణాను ఆపకుంటే ఉద్యమిస్తాం

లక్ష్మణచాంద, అక్టోబర్ 28 : ఇసుక అక్రమ రవాణాను ఆపకుంటే ఉద్యమిస్తామని హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు సురకంటి ఎల్లారెడ్డి పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ఆయన తహసీల్దార్ జానకికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మణచాందతో పాటు మామడ మండలం కమల్‌కోట్, న్యూ సాంగ్వీ గ్రామాల నుంచి ఇసుకను రాత్రి సమయంలో టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్న సంబంధిత అధికారులు పట్టించకోవడం లేదని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాను ఆపకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

బదిలీపై వెళ్తున్న కమిషనర్లకు సన్మానం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 28 : నిర్మల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి ఆదిలాబాద్‌కు బదిలీపై వెళ్తున్న కమిషనర్ రాజును సోమవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ శాలువాతో సన్మానించారు. నిర్మల్ పట్టణ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ అనూఫ్‌కుమార్, ఏఈలు, కార్యాలయ ఉద్యోగులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎదులాపురం, అక్టోబర్ 28: ఆదిలాబాద్ నుంచి నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌ను కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. సన్మానించిన వారిలో అధికారులు నరేందర్, జాదవ్ కిషన్, ఆర్ఐ వెంకటేశ్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Naimulla Khan (Old Name) S/o Murad Khan, H.no 7-1-8/8/3/1 Bhukthapur new bustand road Adilabad. hereby declare that change my name as Nayeemullah Khan (New Name) holding passport no J0671937, dt 16-09-2010 to 15-09-2020 issued at Hyderabad, hence declared.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

పట్టణ సీఐకి సన్మానం

భైంసా, అక్టోబర్ 28 : సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి సోమవారం పట్టణ సీఐ గోపీనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఇక్కడ సభ్యులు, తదితరులు ఉన్నారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభం

భైంసా, అక్టోబర్ 28 : భైంసాలోని గీతా ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులో సోమవార యజమానులుం పూజలు చేసి పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. క్వింటాల్‌కు రూ.7,100 ధరను చెల్లించారు.

విద్యుత్ అమరికలు ధ్వంసం

కుంటాల, అక్టోబర్, 28 : కుంటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన భవనానికి అమర్చిన 4 విద్యుత్ అమరికలను దుండగులు ధ్వంసం చేసినట్లు ఇన్‌చార్జి హెచ్ఎం చంద్ర నాగ్‌కాంత్ తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆ రోజు రాత్రి జరిగి ఉండవచ్చనని భావిస్తున్నామని అన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

భైంసా, అక్టోబర్ 28: ఎమ్మెల్సీ ఓటరుగా ప్రతి విద్యావేత్త నమోదు చేసుకోవాలని తెలంగాణ రికగ్నైజేషన్ పాఠశాలల మేనేజ్‌మెంట్ కోశాధికారి రాఘవేందర్ రావు అన్నారు. సోమవారం భైంసాలోని వేదం పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఆయా పాఠశాలల మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

చాక్‌పెల్లిలో గ్రామ సభ

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 28: చాక్‌పెల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ రెండవ గ్రామసభ నిర్వహించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకంలో పనుల గుర్తింపు, కూలీల బడ్జెట్ అంచనాలను టెక్నికల్ అసిస్టెంట్ సతీశ్ తయారు చేశారు. రూ. కోటి 20 లక్షల బడ్జెట్‌తో పనులను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీయ కార్యదర్శి నరేశ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలి

కుబీర్, అక్టోబర్ 28 : మండల ప్రజలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని కుబీర్ ఎస్ఐ రవీందర్ సూచించారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు తమ బైకులకు రాత్రి హ్యాండిల్ లాక్ చేయాలని, ఇండ్లకు సైతం తాళాలు వేసుకుని జాగ్రత్త పడాలని పేర్కొన్నారు. గల్లీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విలువైన వస్తువులు, నగదు, నగలను బ్యాంకు లాకర్లలో దాచుకోవాలని అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విఠలేశ్వర స్వామి ఆలయంలో హుండీని ఎత్తుకెళ్లిన మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా భోఖర్ తాలూకా దివిశికి చెందిన శివరాంను పట్టుకుని రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

మహిళలకు అవగాహన సదస్సు

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 28 : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గర్భిణులు, బాలింతలకు బాల్య వివాహాలు, మహిళా సాధికారత, ఆడ పిల్లల చదువు ప్రాముఖ్యత, చైల్డ్ సర్వీసెస్, సఖీ కేంద్రం సర్వీసెస్, మహిళల హెల్ప్ లైన్ నంబర్ 181, లైంగిక వేధింపుల గురించి మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టులు జ్యోతి, మౌనిక తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గంగామణి, అరుణ పాల్గొన్నారు.

పెద్దపులి సంచార ప్రాంతాల పరిశీలన

సారంగాపూర్, అక్టోబర్ 28 : మండలంలో నాలుగు రోజుల నుంచి పెద్దపులి సంచారిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం పెద్దపులి సంచరించిన ప్రాంతాలను చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీ శర్వానన్ సందర్శించారు. అటవీ ప్రాంతాలలో పులి తిరిగిన ఆనవాళ్లు ప్రదేశాలను స్వయంగా వెళ్లి చూశారు. అటవీ ప్రాంతంలో జీవాల కోసం ఏర్పాటు చేసిన చెక్‌డ్యామ్‌లను పరిశీలించారు. పులి కనిపిస్తే ఫారెస్టు సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. నిర్మల్ డీఎఫ్‌వో ఆదం నాగినిభాను, ఎఫ్ఆర్వో రామకృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఎఫ్ఆర్వో వేణుగోపాల్, డీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

బైండోవర్ ఉల్లంఘించినందుకు వ్యక్తికి జైలు శిక్ష

దస్తురాబాద్(కడెం),అక్టోబర్ 28 : మద్దిపడగ గ్రామానికి చెందిన తిరుపల్లి సత్తన్న బైండోవర్ ఉల్లంఘించినందుకు సోమవారం ఆదిలాబాద్ జైలుకు పంపినట్లు అబ్కారి శాఖ సీఐ లక్ష్మణ్ రావు తెలిపారు. గతంలో నాటుసారా విక్రయిస్తూ తిరుపల్లి సత్తన్న పట్టుపడగా అతనిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు. ఆయన బైండోవర్‌ను ఉల్లంఘించి నాటుసారా అమ్ముతూ మళ్లి పట్టుబడగా తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జైలుకు పంపినట్లు ఆయన తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

లక్ష్మణచాంద, అక్టోబర్ 28: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం కలుగుతుందని మండల విద్యాశాఖ అధికారి అశోక్‌వర్మ పేర్కొన్నారు. సోమవారం వడ్యాల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి అండర్-17 బాలికల ఎంపిక కబడ్డీ పోటీలను మండల విద్యాశాఖ అధికారి అశోక్‌వర్మ ప్రారంభించారు. జోనల్ స్థాయి పోటీలకు బీ సోనాలి, పీ అంజలి, అనూష(ఆదిలాబాద్), వీ స్వాతిక, సాయిదీక్ష, గాయత్రి(ఆసిఫాబాద్) హరిప్రియ, సరయు, టీ అమూల్య, సీహెచ్ శ్రావణి, టీ మనీష, పీ లాస్య(నిర్మల్), ఎన్ శ్రీజ, నిరీక్ష్య, శృతి(మంచిర్యాల) విద్యార్థులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితారాంరెడ్డి, నాయకులు నరేశ్‌రెడ్డి, లింగాగౌడ్, రమణాగౌడ్, సల్లా రాజేంద్రప్రసాద్, పొలాస గోవర్ధన్, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్వర్ణ ప్రాజెక్టులో పడి ఒకరి మృతి

సారంగాపూర్, అక్టోబర్ 28: ప్రమాదవశాత్తు స్వర్ణ ప్రాజెక్టులో పడి ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... జౌళి గ్రామానికి చెందిన మర్రిపెద్ద లింగయ్య (31) దుస్తులు ఉతికేందుకు ఆదివారం స్వర్ణ ప్రాజెక్టు గేట్ల వద్ద వెళ్లాడు. తిరిగి రాత్రి వరకు ఇంటికి రాలేదు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతుకుతుండగా ప్రాజెక్టు గేట్ల వద్ద నీటిలో తేలి మృతదేహం కనిపించింది. భార్య సురేఖ ఇచ్చిన ఫిర్యాదులో లింగయ్యకు చిన్నప్పటి నుంచి ఫిట్స్ రోగం ఉందని, దుస్తులు ఉతికే సమయంలో ఫిట్స్ వచ్చి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత ప్రదర్శన

తలమడుగు, అక్టోబర్ 28 : భరంపూర్, అర్లి(కే) గ్రామాల్లో భరంపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై కళాజాత ప్రదర్శన ఏర్పాటు చేశారు. కళాకారులు సైబర్ నేరాలు, బ్యాంక్ రుణాలు, పొదుపు ఖాతాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం అర్లి(కే) పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని దవాఖానలపై చర్యలు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 28 : నియమ, నిబంధనలు పాటించని ప్రైవేట్ దవాఖానలపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ(లెప్రసీ) జాయింట్ డైరెక్టర్ జాన్‌బాబు అన్నారు. నిర్మల్ జిల్లాలోని పలు ప్రైవేట్ దవాఖానలు, కెమికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, జోనల్ టాస్క్‌ఫోర్స్ బృందం సోమవారం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 రూల్స్ 2022 ప్రకారం అన్ని ఆసుపత్రులు విధిగా నియమ, నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి దవాఖానలో సేవల రుసుములను తెలిపే చార్ట్‌ను ప్రదర్శించాలని, దానికి అనుగుణంగానే రుసుములు తీసుకోవాలని కోరారు. దవాఖానలో పనిచేసే వైద్యులు, సిబ్బంది రాష్ట్ర మెడికల్ కౌన్సిల్, పారా మెడికల్ బోర్డు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రాజేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పంటలను మద్దతు ధరకు విక్రయించాలి

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 28 : రైతులు పండించిన పంటలను ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించాలని హైమెండోర్ఫ్ రైతు ఉత్పత్తి దారుల సంస్థ సీఈవో కాంబ్లే ప్రజ్ఞశీల్ అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పండించిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాఫెడ్ ద్వారా మక్కలకు రూ.2225 మద్దతు ధర లభిస్తుందని అన్నారు. త్వరలో ఉట్నూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని తెలిపారు. అదేవిధంగాశనగ విత్తనాలు మండల సమాఖ్యలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎదులాపురం, అక్టోబర్ 28 : పురుగుల మందు తాగి రిమ్స్‌లో చికిత్స పొందుతూ యువకుడి మృతి చెందినట్లు టూ టౌన్ సీఐ సీచ్ కరుణాకర్ రావ్ తెలిపారు. ఆదిలాబాద్‌లోని గాంధీనగర్‌లో నివాసముంటున్న మేస్త్రి షేక్ ఇమ్రాన్(30) హైడ్రోసిల్ బాధ భరించలేక ఆదివారం ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు రిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి అన్న షేక్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ తెలిపారు.